జనగామలో భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వరంగల్ సీపీ అంబర్ కిశోర్‌ఝా

బాధితులకు బాసటగా భరోసా కేంద్రం

- లైంగికదాడులకు గురైన వారికి పోలీసుశాఖ అండగా నిలుస్తుంది
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

జనగామ, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : లైంగికదాడులకు గురైన మహిళలు, బాల బాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉమెన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీ రవి గుప్తా, అడిషనల్ డీజీపీలు షికా గోయల్, మహేశ్ భగవత్‌తో కలిసి వర్చువల్ ద్వారా భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌కిశోర్‌ఝా మాట్లాడుతూ భరోసా కేంద్రంలో లైంగికదాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. ఇందులో భాగంగానే బాధితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందిస్తామన్నారు. బాధితులకు కౌన్సెలింగ్ నిర్వహించడం సహా అవసరమైతే వారికి భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారాన్ని కూడా అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బందితోపాటు ఇతర సహాయ సిబ్బందికి సంబంధించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లనవసరం లేకుండా పూర్తి స్థాయిలో సహకారం అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, జనార్ధన్‌రెడ్డి, కృష్ణతో పాటు సీఐలు, ఎస్సైలు, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధిహామీ'లో కూలీల సంఖ్య పెంచాలి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఉమామహేశ్వర్

దేవరుప్పుల, ఫిబ్రవరి 6: గ్రామాల్లో వ్యవసాయ పనులు ముగిసిన నేపథ్యంలో ఉపాధిహామీ పనులకు కూలీలు తరలిరావాలని మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో ఉమామహేశ్వర్ అన్నారు. మండలంలోని మన్‌పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డిగూడెం, దేవరుప్పుల లో మంగళవారం పర్యటించిన ఆయన ఉపాధిహామీ పనులను పరిశీలించి సిబ్బంది, కూలీలకు సూచనలు చేశారు. మండలంలో 1800మంది కూలీలు పనులు హాజరవుతున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచాలని గ్రామ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మేట్లను కోరారు. పంచాయతీ కార్యదర్శులు జిలుకర వెంకన్న, వాణిశ్రీ, అంజలి, కల్యాణి పాల్గొన్నారు.

టీఎస్ ఎస్‌టీఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జఫర్‌గడ్, ఫిబ్రవరి 6 : తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం(టీఎస్ ఎస్‌టీఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు ఫోరం బాధ్యులు తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో బాధ్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు సోషల్ స్టడీస్ ఫోరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎం కనకయ్య, ఉపాధ్యక్షుడి రేచవేణి కిరణ్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎం ఝాన్సీ, ప్రధాన కార్యదర్శిగా ఎం సుభాష్, కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా ఎం విజయ్‌కుమార్, సలహాదారుగా శ్రీదేవిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రామచంద్రం, వెంకటేశ్వర్లు, హరిలాల్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మాత్రలు అందించాలి

మాట్లాడుతున్న డాక్టర్లు శ్రీనివాస్, సిద్ధార్థరెడ్డి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఏడాది నుంచి 19సంవత్సరాల లోపు ఉన్న వారికి నట్టల నివారణ మందులు ఇవ్వాలని డాక్టర్లు శ్రీనివాస్, సిద్ధార్థరెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సీహెచ్ సీలో ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 12నుంచి నిర్వహించే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు, ఏఎన్ ఎంలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు అంకితభావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్, డాక్టర్ రూప, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సుదర్శన్‌రెడ్డి, డాక్టర్ శిరీషతో పాటు అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వ్యాఖ్యలపై భగ్గుమన్న బీఆర్ఎస్

- జనగామలో నల్ల జెండాలతో నిరసన
- కాంగ్రెస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిక

జనగామ చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జనగామ, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయి మరిచి వ్యాఖ్యలు చేయడంపై జనగామలో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. మంగళవారం ఆర్టీసీ చౌరస్తాలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నల్లజెండాలు, నల్ల చొక్కాలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసన తెలిపారు. కాంగ్రెస్ డౌన్‌డౌన్, రేవంత్ రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలె సిద్ధిలింగం మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి తెలంగాణకు పెద్దదిక్కుగా ఉన్న కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడడం సీఎం హోదాకు మంచిది కాదన్నారు. గ్రామస్థాయి నాయకుడి మాదిరిగా సీఎం మాట్లాడటం రాజకీయాల్లో మంచిది కాదని, కేబినెట్ సమావేశంలో కూడా సీఎం వ్యాఖ్యలను మంత్రి తుమ్మల తప్పుబట్టిన అంశాన్ని ఆయన గుర్తు చేశారు. గోదావరి జలాలను రాష్ట్రానికి తెచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేసిన కేసీఆర్‌ను పరుశ పదజాలంతో మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. పరిపాలన పగ్గాలు చేపట్టి రెండు నెలలు కాకముందే కృష్ణా నదీ జలాలను ఆంధ్రకు అప్పగించడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమేనన్నారు. ఇప్పటికైనా సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు ప్రేమలతారెడ్డి, మల్లిగారి చంద్రకళ, నాయకులు ఇర్రి రమణారెడ్డి, నిమ్మతి మహేందర్‌రెడ్డి, గజ్జెల నర్సిరెడ్డి, యాదగిరిగౌడ్, శారద, గంగాభావాని, వెంకన్న, తిప్పారపు విజయ్, మామిడాల రాజు, సెవెల్లి మధు, ఉల్లెంగుల సందీప్, పానుగంటి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

హాజరు కానున్న ఎమ్మెల్యే పల్లా

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : పార్లమెంటు ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో బుధవారం జనగామ నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండీ ఫిరోజ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జనగామ మండలం పసరమడ్లలోని ఉషోదయ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల బాధ్యులు తరలిరావాలని కోరారు.

ఈవీఎంలను తనిఖీ చేసిన కలెక్టర్

గోదాములో ఈవీఎంలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ శివలింగయ్య

జనగామ, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య కలెక్టరేట్‌లోని గోదాములోని ఈవీఎంలను తనిఖీ చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సీ) నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 వరకు తనిఖీలు చేస్తామని, ఎఫ్ఎల్సీ ప్రక్రియను సీసీ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవీఎం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై అవగాహన

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం, 19న మాప్ అప్ డే సందర్భంగా మంగళవారం కలెక్టర్ శివలింగయ్య పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 19ఏళ్లలోపున్న వారిలో నులి పురుగుల నిర్మూలనకు మాత్రలు వేయనున్నారన్నారు. వీటిని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇస్తారన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శ్రీదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్, డీడబ్ల్యూవో జయంతి పాల్గొన్నారు.

సేవలను ప్రజలు మరిచిపోరు : ఎంపీపీ


మాజీ సర్పంచులను సత్కరిస్తున్న ఎంపీపీ మేకల కళింగరాజు

జనగామ రూరల్, ఫిబ్రవరి 6: ఐదేండ్లు ఎంతో కష్టపడి గ్రామాలను ఇష్టంతో అభివృద్ధి చేసిన సర్పంచులను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాజీ సర్పంచులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల్లో ఎంతగానో అభివృద్ధి జరిగిందన్నారు. సీసీ రోడ్లు, పల్లెప్రకృతివనాలు, నర్సరీలు, వైకుంఠధామాల నిర్మాణం జరిగిందన్నారు. అనంతరం మాజీ సర్పంచులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిప్యూటీ సీఈవో వసంత, ఎంపీడీవో రాజా త్రివిక్రమ్, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షురాలు బొల్లం శారద, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గండి ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గడ్డం సమ్మయ్యకు ఘన సత్కారం

గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న ఒగ్గు రవి

దేవరుప్పుల, ఫిబ్రవరి 6: పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యను ఉస్తాన్ బిస్మిల్లాఖాన్ జాతీయ పురస్కార గ్రహీత, ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఒగ్గు రవి ఘనంగా సన్మానించాడు. సమ్మయ్య స్వగ్రామం అప్పిరెడ్డిపల్లికి మంగళవారం వచ్చిన ఆయన గడ్డం సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. జానపద కళలకు సమ్మయ్య జీవం పోస్తున్న జాతిరత్నమన్నారు. కళాకారులకు కేంద్రం అవార్డులు ప్రదానం చేయడం శుభ పరిణామమన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కూనూరు విద్యార్థినులు

పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

జఫర్‌గడ్, ఫిబ్రవరి 6 : రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో హెచ్ఎం ఫర్వేజ్ మాట్లాడుతూ విద్యార్థినులు పల్లె గౌతమి, సుతారి రిషిత, శవనబోయిన పూజ ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థినులను పీఈటీ యాదగిరి, ఉపాధ్యాయులు అభినందించారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : రెండో విడుత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 9నుంచి 12గంటల వరకు జరుగుతున్నాయి. మంగళవారం జనరల్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌కు 277మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 268మంది హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులో 242మందికిగానూ 211 మంది హాజరయ్యారు. సాయంత్రం జరిగిన జనరల్ సబ్జెక్టులో 136మందికి గానూ 135మంది, ఒకేషనల్‌లో 201మందికి గానూ 188 మంది హాజరయ్యారని డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు.

నేటి నుంచి పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

దేవరుప్పుల, ఫిబ్రవరి 6: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు గ్రామాల్లో పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 7వ తేదీన గ్రామసభలు నిర్వహించి స్థానికంగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తామన్నారు. గ్రామపంచాయతీల పరిధిలోని వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డు, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణాల్లో శానిటేషన్, 8న రహదారుల క్లీనింగ్, గుంతలు లేకుండా చూడడం, ప్రభుత్వ స్థలాల్లో పనికిరాని మొక్కల తొలగింపు, మురుగు కాల్వల శుభ్రం, 9న ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించడం, 10న వాటర్‌ట్యాంకుల క్లీనింగ్, లీకేజీలు అరికట్టడం, 12న పల్లె ప్రకృతి వనాలను సందర్శించి మొక్కలను పరిశీలించడం, బోర్‌వెల్ రంధ్రాలను పూడ్చడం, 13న స్వచ్ఛభారత్ మిషన్ దినోత్సవం, మరుగుదొడ్లు లేని చోట ఏర్పాటు చేయడం, 14న వాటరింగ్ డే పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల్లో మొక్కలకు నీరు పోయడం, 15న మరోసారి గ్రామ సభ నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఎంపీడీవో వివరించారు. మద్యం, మత్తు పదార్థాలు, గుట్కాలతో కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.

జిల్లాలో 6వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్

ఆయిల్‌పామ్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

పాలకుర్తి, ఫిబ్రవరి 6: జిల్లాలో 6 వేల ఎకరాలకు ఆయిల్‌పామ్ విస్తరించిందని, వచ్చే మే నెలలో పాలకుర్తి మండలం నుంచే గెలలకోత ప్రారంభిస్తున్నట్లు ఆయిల్ ఫెడ్‌డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తొర్రూరులో ఆయిల్‌ఫెడ్, ఉద్యానశాఖ సంయుక్తంగా ఆయిల్‌పామ్ సాగు, యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ ఇచ్చారు. నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, అంతర్ పంటల సాగు, పంట కోతలో మెళకువలను వివరించారు. మొక్కలు నాటిన 12నెలలకు పూత ప్రారంభమవుతుందని వెల్లడించారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ 30నెలల వరకు వచ్చిన పూలను తొలగిస్తే గెలలు బాగా వస్తాయన్నారు. 36నెలల అనంతరం దిగుబడులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి ధీరజ్‌కుమార్, ఆయిల్‌ఫెడ్ ఫీల్డాఫీసర్ వరుణ్ పాల్గొన్నారు.

వాన నీటిని ఒడిసిపట్టేందుకే చెక్‌డ్యాముల నిర్మాణం

చెక్‌డ్యాము నిర్మాణాన్ని పరిశీలిస్తున్న బాలశౌరి

తరిగొప్పుల, ఫిబ్రవరి 6: వాన నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంపొందించేందుకు చెక్‌డ్యాముల నిర్మాణం చేపడుతున్నట్లు లోడి స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు తెలిపారు. మానోసు యూనిదాస్ వారి సహకారంతో లోడి సంస్థ డైరెక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని జాలుబాయి తండా, బొంతగట్టునాగారంలో చెక్‌డ్యాములు నిర్మిస్తున్నట్లు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలశౌరి తెలిపారు. కార్యక్రమంలో మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, కనకం రవీందర్, భూక్యా బిచ్చ, తిరుమల, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడిన వ్యక్తి అరెస్టు

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని పలు ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్మెట మండలం మల్కపేటకు చెందిన మాచర్ల రాజు ఆరు నెలల క్రితం పోచన్నపేట దుర్గామాత ఆలయంలో, సాల్వాపూర్ కొండపోచమ్మ ఆలయంలో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. మంగళవారం బచ్చన్నపేట బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కన్పించడంతో అతడిని విచారించామన్నారు. చోరీలకు పాల్పడ్డానని రాజు ఒప్పుకోవడంతో సొత్తు రికవరీ చేసి కోర్టులో హాజరుపర్చగా, 14రోజులు రిమాండ్ విధించారని ఎస్సై వెల్లడించారు. నేరస్తుడిని పట్టుకున్న ఎస్సై సతీశ్, కానిస్టేబుల్ జమాలొద్దీన్, అనిల్‌ను జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ సాయిరమణ అభినందించారు.

లైంగికదాడిలో ఒకరికి రిమాండ్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని సాల్వాపూర్‌లో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

బెల్ట్‌షాపులను నియంత్రించాలి

పాలకుర్తి, ఫిబ్రవరి6: గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని, ఇందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల క్యాదర్శి మాచర్ల సారయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు కొనసాగుతున్నందున పేదలు ఆర్థికంగా చితుకుతున్నారని, అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమసత్యం, లక్ష్మణ్, కొమురయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

'సాంకేతిక రంగంలో ముందుండాలి'

జనగామ రూరల్, ఫిబ్రవరి 6: ఆధునిక యుగంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సాంకేతిక రంగంలో ముందుండాలని క్రీస్తు జ్యోతి ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని యశ్వంతాపూర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ యూత్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను యువత వినియోగించుకోవాలని కోరారు. 121మంది విద్యార్థులను ఎంపిక చేసిన ఐసీటీ పాయల్ ఫౌండేషన్ వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీ అధినేత గోపాల్, ఆర్ఎం షేక్ గౌస్‌పాషా, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దినేష్, కళశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అషర్, కోఆర్డినేటర్లు సరిత, నీలిమ, సుధీర్, డాలీ, నాగరాజు, మీనా, అర్చన పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీలను అందిస్తున్న దాత

ప్రభుత్వ పాఠశాలకు టీవీల వితరణ

జఫర్‌గడ్, ఫిబ్రవరి 6 : మండలంలోని కూనూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పల్లెపాటి రాజ్‌కుమార్‌రెడ్డి రూ.80వేల విలువైన రెండు టీవీలు, సౌండ్ బాక్సులను విరాళంగా ఇచ్చారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వీటిని రాజ్‌కుమార్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి అందించారు. హెచ్ఎం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించిన రాజ్‌కుమార్‌రెడ్డి, మల్లారెడ్డికి అభినందనలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని కొన్నె గ్రామంలో ఇటీవల మృతి చెందిన బొర్ర పెద్దులు కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్ మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి తనవంతుగా రూ.5వేలు సాయం అందించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవడమే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్, కురుమ సంఘాల పెద్దలు యాట రామచంద్రయ్య, కురాము కనకయ్య, నాయకులు రాములు, కిష్టయ్య, బాలరాజు, శ్రీనివాస్, కనుకయ్య, భిక్షపతి, కిష్టయ్య, కమలాకర్, రవి, భాస్కర్, సురేశ్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నర్మెట, ఫిబ్రవరి 6 : మండలంలోని మల్కపేట మాజీ ఉపసర్పంచ్ బానోత్ బాల్సింగ్ తల్లి బానోత్ తారమ్మ(70) మంగళవారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. తారమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, నాయకులు చెవుల పరశురాములు, ప్రజ్ఞాపురం శ్రీధర్, లకావత్ లాలు, కాల్వ అశోక్, బానోత్ తిరుపతి, కన్నెబోయిన రామకృష్ణ, బూస అంజయ్య, ఎదునూరి సత్తయ్య, ఆంజనేయులు, ప్రవీణ్, అరుణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **G.VENKATA RAJI REDDY** (Old Name), **S/o. GANTA MOHAN REDDY,** R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to **GANTA VENKAT RAJI REDDY** (New Name)
NTW-0346

CHANGE OF NAME

★I, **MAMIDALA ANNAPURNA** (New Name), previously called **MAMIDALA ANNAPOORNA** (Old Name), **W/o. MAMIDALA PRAKASH,** R/o. H.No. 1-9-965, Postal Colony, Near: Adalath, Hanamkonda Dist.- 506002, T.S., solemnly declare.
NTW-16901

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

దీక్ష చేస్తున్న యాసారపు కరుణాకర్, శివరాంగౌడ్

జనగామ, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : వడగండ్ల వానతో జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని కోరుతూ స్థానిక ఆర్టీసీ చౌరస్తా సెంటర్‌లో రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతున్నది. రెండో రోజు మంగళవారం స్వచ్ఛందసేవా సంస్థ ప్రతినిధి యాసారపు కరుణాకర్, ఓయూ జేఏసీ నేత శివరాంగౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని పలు మండలాల్లోని 26వేల మంది రైతులకు చెందిన 42 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి రూ.10వేల పరిహారం ప్రకటించి మొదటి విడుత నిధులు విడుదల చేసిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిస్థాయిలో రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సామాజిక ఉద్యమకారుడు సీసా శ్రీధర్‌గౌడ్, సలహా